


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 41
సంచిక : 171
పేజీలు : 3

గురువారం, మార్చి 12, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# సీఎం చేతుల మీదుగా గృహ ప్రవేశాలు

## డిప్యూటీ సిఎం భట్టి , మంత్రులు పొంగులేటి, తుమ్మల



### - భూదాన్ భూమిలో పట్టాలు పంపిణీ

**టి మీడియా, మార్చి 11,ఖమ్మం:**డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూపేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం నేడు పట్టాలు అందిస్తుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంతమంది కావాలని దురుద్దేశంతో సామాజిక మాధ్యమాలలో విష ప్రచారం చేస్తున్నారని, ఎవరు ఏం ప్రచారం చేసిన పేదలకు న్యాయం జరగాలనీ అంతిమ లక్ష్యాన్ని సాధించే దిశగా తాము పని చేస్తున్నట్లు తెలిపారు. పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్ధిదారులకు సీఎం, కేబినెట్సహచరుల సహకారంతో 31 పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షానికి లేదని స్పష్టం చేశారు. .పేదలను మోసం చేసి దళారులు వసూలు చేసిన డబ్బు ఒక్క రూపాయి కూడా వదలకుండా పూర్తి స్థాయిలో వసూలు చేసి బాధితులకు అందించాలని మంత్రి పోలీస్



కమీషనర్ ను ఆదేశించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి పేదలను కొంత మంది ముఠాగా ఏర్పడి మోసం చేస్తే గత పాలకులు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సిసిఎల్ఏ ఆ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. అనధికారికంగా నిరుపేదలు నివసించే దుస్థితి రాకుండా అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. 311 మంది లబ్ధిదారులే కాకుండా మరో 101 మంది నిరుపేదలకు వారి సొంత ఊరిలో ఉన్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల బాధితులలో పారదర్శకంగా చేపట్టిన సర్వే ద్వారా అర్హులుగా గుర్తించిన ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు 26 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వెలుగు మట్ల లబ్ధిదారులు మాట్లాడుతూలి గత 8 సంవత్సరాలుగా భూదాన్ భూములలో ఉంటున్నప్పటికీ రోడ్లు, కరెంట్, త్రాగునీరు వంటి మౌళిక వసతులు లేక చాలా ఇబ్బందులు పడ్డామని, నేడు అన్ని వసతులతో కూడిన లేఔట్ లో తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, నిరుపేదలైన తమను అర్హులుగా ఎంపిక చేసి పట్టాలు పంపిణీ చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ద.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం

**-సురక్షిత త్రాగునీటి వినియోగంపై అవగాహన**

**-మండల పర్యటన లో జిల్లా కలెక్టర్ అంకిత్**

**టి మీడియా,మార్చి 11,చంద్రుగొండ :**ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని బెండలపాడు గ్రామం సహా పలు ప్రాంతాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, ఆశ్రమ పాఠశాల, బస్టాండ్ పారిశుధ్య కార్యక్రమాలు తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన సురక్షిత త్రాగునీటి వినియోగంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోర్ నీరు, మిషన్ భగీరథ నీరు, ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధి చేసిన నీటిలో లవణాల తేడాలను



ప్రయోగాత్మకంగా ప్రజలకు వివరించారు. ప్రజల్లో సురక్షిత త్రాగునీటి వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు అధికారులు మరింత చురుకుగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే రేపు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం బెండలపాడు గ్రామంలోని ప్రాథమిక



పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న మధ్యాహ్న భోజనం, వారానికి ఎన్ని గుడ్లు అందుతున్నాయి, భోజనం నాణ్యత ఎలా ఉందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తరగతి గదిలో ఏర్పాటు చేసిన పెయింటింగ్‌లు పరిశీలించి అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడిన కలెక్టర్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం, మరుగుదొడ్ల సంఖ్య, వాటి పరిశుభ్రత

మిగతా 3లో



# విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

**-లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.**

**టీ మీడియా, మార్చి 11, కొణిజర్ల :**గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లు కార్యదర్శులదే ప్రధాన బాధ్యతని స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పేర్కొన్నారు. లింగగూడెం రైతు వేదికలో బుధవారం కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

మిగతా 2లో



# ప్రతి ఎకరాకు సాగునీరు లక్ష్యం

## -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### -- దోమలవాగుకు సీతారామ నీళ్లు విడుదల

**టి మీడియా,మార్చి 11,బూర్గంపహాడ్ :** ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం బూర్గంపహాడ్ మండల పరిధి నకిరిపేట పరిధిలోని దోమలవాగుకు సీతారామ ప్రాజెక్టు నీటిని ప్రత్యేక పూజలు నిర్వహించి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నకిరిపేట పరిధిలోని దోమలవాగు ఈ ప్రాంత రైతులకు జీవనాధారంగా ఉందని, దోమలవాగుకు రూ.186 కోట్లు వెచ్చించి త్వరలో మినీ రిజర్వాయర్ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం దోమలవాగు పరిధిలో 600 నుండి 800 ఎకరాలకు సాగునీరు అందుతుండటంతో రైతులు పంటలు ఎండిపోకుండా కాపాడుకున్నట్లయిందన్నారు. దోమలవాగు మినీ రిజర్వాయర్ అయితే 2 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రెండు పంటలకు డోకా ఉండదన్నారు. సాగునీరు సకాలంలో అందితే వరిసాగుతో పాటు ఆకుకూరలు, కూరగాయల సాగు కూడా చేపట్టవచ్చని తెలిపారు.అనంతరం నకిరిపేటలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, మౌలిక సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర విషయాలపై ఆరా తీశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, వారికి నాణ్యమైన విద్య, భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జమలారెడ్డి, సీతారామ ప్రాజెక్టు ఈఈ తెల్లం వెంకటేశ్వరరావు, ఏఈ గణేషానాయక్, నకిరిపేట సర్పంచ్ సర్పా నాగమణి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, భజన సతీష్, ప్రసాద్, ఇంగువ రమేష్, బాదం రమేష్రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.



# సివిల్ సప్లైయ్ రైడ్స్

### వంట గ్యాస్ సిలెండర్ లూస్వాదినం

**టి మీడియా,మార్చి 11,భద్రాద్రికొత్త గూడెం :**జిల్లా పౌర సరఫరాల అధికారి, భద్రాద్రి కొత్తగూడెం వారి కార్యాలయ సిబ్బంది కలసి11ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 3.00 గంటల వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెంపట్టణములో హోటళ్ళు మరియు రెస్టారెంట్లను తనిఖీ చేయగా క్రింద తెలిపిన హోటళ్ళు, రెస్టారెంట్లలో యందువ్యాపారము కొరకు ఉపయోగించే సిలెండర్ల కు బదులుగా గృహోపకర గ్యాస్ సిలెండర్లను ఉపయోగిస్తున్నారని గుర్తించిఅట్టి సిలెండర్ల ను స్వాధీనము చేసుకొని తదుపరి చర్యలు తీసుకొనుటకు గాను నివేదికను కలెక్టర్ (పౌర సరఫరాలు),భద్రాద్రి కొత్తగూడెం వారికీ సమర్పించ నైనది.హోటళ్ళు / రెస్టారెంట్ల పేరు 1 )ఫాస్ట్ ఫుడ్ సెంటర్, కొత్తగూడెం 3,2 )స్వప్న బార్ రెస్టారెంట్1,3) కన్యకా పరమేశ్వరి హోటల్ 4,4 )తిరుమల హోటల్ 1,5) శ్రీ దుర్గా భవాని హోటల్ 1,6) రాయల్బిర్యానిసెంటర్,మొత్తంస్వాధీనము చేసుకున్న సిలెండర్ల సంఖ్య 11 అని తెలిపారు.

# కావూరి మృతి పట్ల మాజీ ఎంపీ నామ తీవ్ర దిగ్భ్రాంతి

**టీ మీడియా, మార్చి 11, హైదరాబాద్ :** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన చిన్న మామయ్య అయిన మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎంపీ నామ ఉద్వేగానికి లోనయ్యారు. ఇటీవల నామ కావూరిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. త్వరగా కోలుకుంటారని భావించిన సమయంలో ఇలా జరగడం ఎంతో బాధాకరమని నామ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు, తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు. రాజకీయాల్లో, వ్యాపార రంగంలో ఎంతో అనుభవం గడించిన వ్యక్తి, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమైన వ్యక్తి ,రాజకీయాల్లో, వ్యాపారాల్లో మచ్చలేని నాయకుడే కాక కావూరి నామకు బంధుత్వాల్లో పెద్ద దిక్కుగా ఉండేవారని తెలిపారు.



రాజకీయ రంగంలో అడుగుపెట్టిన నాటి నుండి కూడా కావూరి ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన అనుభవజ్ఞుడైన నాయకుడని, ఐదుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై, ఒకసారి కేంద్ర జౌళీ శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో ప్రజా సమస్యలను ధైర్యంగా ప్రస్తావిస్తూ దేశాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. తన దగ్గరకు సహాయం కోరి వచ్చిన ఎందరికో తన వంతు సహాయ సహకారాలు అందించారని, అంతే కాకుండా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన నిరంతరం పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందటంతో పాటు దశాబ్దాల పాటు రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడిగా కావూరి నిలిచారని నామ తెలిపారు. పారిశ్రామిక రంగం, మౌలిక వసతుల అభివృద్ధి విషయంలో కూడా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైందన్నారు. వ్యాపార, రాజకీయాల్లో ఆయన అనుభవం, దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం అనేక మందికి మార్గదర్శకంగా నిలిచిందని వెల్లడించారు.కావూరి సాంబశివరావు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు మరియు అభిమానులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని నామ ఉద్ఘాటించారు.

# ఉత్తమ జాతీయ అవార్డు శుభ సూచికం

## -సెంట్రల్ సెక్రెటరీ తారచందన్



**టి మీడియా, మార్చి 11,ఖమ్మం రూరల్:**ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం లోనీ చింతపల్లి గ్రామం అంటేనే అందరికి గుర్తుకు వచ్చేది ఎర్ర బోలు కొంగలతో అందరు ఇష్టపడే ఒక పర్యాటక ప్రాంతం గా పేరుగాంచిన గ్రామం అని ,అటువంటి గ్రామం ఒక అడుగు ముందుకు వేసి కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు ఇచే ఉత్తమ జాతీయ అవార్డులకు 2023–2026 అవార్డ్స్ పేర్ల లిస్టు లో స్థానం దక్కించుకుంది. ,సహజం గా ఈ అవార్డు అనేది కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామ పంచాయతీ ఐతే ప్రజలకు తాగునీటి సరఫరా నిరంతరం అందించటం ,మౌలిక వసతులు అభివృద్ధి చేసుకుంటూ గ్రామం లో విద్య వైద్యం పరిసర ప్రాంతాల్లో శుభ్రత పెంపొందించటంవంటి సదుపాయాలను కల్పించే గ్రామాలకు సంబంధిత అధరాలు పరిగణించి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డ్స్ ను ఇస్తుంటారు , పైన చెప్పినటువంటి సదుపాయాలను చింతపల్లి గ్రామ పంచాయతీ కల్పించటం వలన కేంద్ర ప్రభుత్వం నుండి సెంట్రల్ సెక్రెటరీ తారచందన్ , చింతపల్లి గ్రామం వచ్చి గ్రామం లోని పాఠశాలలను అంగన్వాడీ కేంద్రాలను చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించడం జరిగింది. వీరితోపాటు జిల్లా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీక్ష రైనా , మండల డి పి ఓ, డి ఎల్ పి ఓ, ఎంపిడిఓ సందర్శించారు. ఈ సందర్భంగా చింతపల్లి గ్రామం నీ ఉద్దేశించి తారచందన్, మాట్లాడుతూ ఇక్కడి వాతావరణం చాలా ప్రశాంతం గాను, గ్రామం లోని చెట్ల పై ఉన్న ఒక అరుదైన సైబీరియా కొంగల కళరింపుతో మనసుకు ప్రశాంతం గా అనిపించింది అని ఇటు వంటి గ్రామం ఉత్తమ జాతీయ అవార్డు పేర్ల లిస్ట్ లో స్థానం దక్కించుకోవటం శుభ సూచికం అని భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు ఈ గ్రామం అందుకోవాలని వాక్యానించారు, ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సర్పంచి అరెంపుల మరియమ్మ ,మాజీ సర్పంచ్ ముత్యం చిన్న కృష్ణరావు, ఉప సర్పంచ్ సుదగాని విజయలక్ష్మి ,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ముత్యం పెద్ద కృష్ణారావు ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ ,ఎంపీటీసీ తోట యశోద, గ్రామ పెద్దలు తోట జగన్, తోట శ్రీనివాస్ ,తోట వీరభద్రం, తోట రామకృష్ణ, కొత్తపల్లి రాంబాబు ,చాపల రాకేష్ , అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొనటం జరిగింది.

# విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు.

### -లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.



**టీ మీడియా, మార్చి 11, కొణిజర్ల** :గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లు కార్యదర్శులదే ప్రధాన బాధ్యతని స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పేర్కొన్నారు. లింగగూడెం రైతు వేదికలో బుధవారం కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని. విధులలో అలసత్వం వహించే అధికారులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు సేవ చేసే అదృష్టం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు కలిగిందని సర్పంచ్ లందరూ బాధ్యతగా వ్యవహరించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అర్హత కలిగిన వాళ్ళందరికీ ఇందిరమ్మ ఇళ్ళు అందుతాయని ఏప్రిల్ లో రెండో విడత కింద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 31 నాటికి 70 శాతం ఇళ్ళ నిర్మాణాలు పూర్తిచేసి గృహప్రవేశాలు జరగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలున్న రైతుల జోలికి ఫారెస్ట్ అధికారులు రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్ అరుణ, ఎంపీఓ ఉపేంద్రయ్య, ట్రాన్స్కో అధికారి డి రమేష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాల ఫలితమే ఇళ్లస్థలాలు, ఇళ్ళు

## -సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న



**టీ మీడియా,మార్చి11,ఖమ్మం :** పక్షం రోజులపాటు ఐక్యంగా, ధైర్యంగా పోరాడిన ఫలితంగానే , వెలుగుమట్ల పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వెలుగుమట్లప్రజలు, వారికి మద్దతుగా నిలిచిన వామపక్షాలు, ప్రజాసంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు చేసిన పోరాటాలు, ఆందోళనలు ఫలితంగానే ప్రభుత్వం తలొగ్గి, కూల్చిన చోట మళ్లీ స్థలాలు, ఇళ్లు ఇవ్వాల్సి వచ్చిందన్నారు. హక్కులు సాధించిన భూదాన్ బాధితులకు అభినందనలు. వారికి అండగా నిలిచిన వామపక్ష, రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. అత్యంత దుర్మార్గానికి ఒడిగట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులు, అధికారులు చేసిన తప్పులను సరిదిద్దుకొని దిగి రావటం హర్షనీయమన్నారు. ప్రజల పోరాటానికి తలొగ్గి ఇండ్లుమంజూరు చేయటమే కాదు చిత్తశుద్ధితో నిర్మించాలని, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అవి పూర్తి అయ్యేవరకు ప్రజలకు అండగా సిపిఎం ఉంటుందన్నారు. మిగిలిపోయిన బాధితులకు, అర్హులైన వారికి కూడా స్థలాలు,ఇళ్ళు ఇవ్వాలని, వారికి న్యాయం జరిగేలా సిపిఎం పోరాడుతూనే ఉంటుందన్నారు. భూదాన్ భూమిలో మిగిలిన మరో 30 ఎకరాల భూమి ఏమైందో, ఎక్కడున్నదో, బయటికి తీయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.అన్యాక్రాంతమైన భూదాన్ భూమికోసం పోరాటం సాగుతుందని నున్న తెలిపారు. గత 15 రోజులుగా సిపిఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు బాధితులకు అండగాలిచారని, వారికి వీలైన పద్ధతుల్లో సహాయం చేయడమే కాక, వారందరికీ ధైర్యం చెప్పి ఐక్యంగా నిలిపిన విషయాన్ని నున్న గుర్తు చేశారు.

# లేబర్ కోడ్ లు అమలుతో... నియంతలు కానున్న యజమానులు

### సీఐటీయూ నాయకులు అర్జున్

**టీ మీడియా, మార్చి 11, అశ్వారావుపేట**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు అమలులోకి వస్తే యజమానులు నియంతలుగా మారి కార్మిక హక్కులకు భంగం కలిగిస్తారని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పిట్టల అర్జున్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం వీటిని అమలు చేసేందుకు పావులు కదుపుతుందని, కార్మికులకు నష్టం కలిగించే ఈ లేబర్ కోడ్ లను అమలు చేయబోమని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం సుందరయ్య భవన్‌లో కే.భారతి అధ్యక్షతన సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కార్మిక శాఖ యజమానులు శాఖగా కాకుండా కార్మికుల పక్షాన నిలిచే శాఖగా ఉండాలని అప్పుడే కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తల ప్రయోజనాలే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటే కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్ కేసు పాక నరసింహారావు, విష్ణు కుమారి, ఏసు, దేవి, భూదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జీసిసి స్టాల్ ను ప్రారంభించిన ఐటీడీఏ ఏపీవో

**టీ.మీడియా,మార్చి11,చింతూరు:**చింతూరు సంతలో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో స్టాల్ ను ఏపీవో రామ తులసి బుధవారం ప్రారంభించారు.ఏజెన్సీలో గిరిజనులకు నాసిరకమైన సరుకులు తీసుకొని ఇంటికి వెళ్లడం అనారోగ్యాల పాలవుతున్నారని గమనించిన గిరిజన సహకార సంస్థ, గిరిజనుల కోసం ప్రత్యేకంగా బుధవారం సంతలో స్టాల్ ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ దేవరాజ్ మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ ద్వారా నాణ్యమైన పప్పు దినుసులతోపాటు తేనె నూనె అన్ని రకాల నాణ్యమైన నిత్యవసరాలు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## అప్పు గొడవ ప్రాణం తీసింది

**టి మీడియా, మార్చి 11,నార్కట్‌పల్లి :** నల్గొండ జిల్లాలో నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెంలో అప్పు వసూలు సందర్భంగా జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రంగా గాయపడిన శంభులింగం (60) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పదిర గ్రామానికి చెందిన సూర ఆంజనేయులు, శంభులింగం మధ్య అప్పు విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం ఇద్దరి మధ్య మాటామాట పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో శంభులింగం ఛాతి భాగంలో తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో శంభులింగంను హుటాహుటిన నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శంభులింగం ప్రాణాలు విడిచాడు.గతంలోనే పెద్దల సమక్షంలోనే రూ.80వేల అప్పు చెల్లించినప్పటికీ, ఇంకా డబ్బులు వస్తాయని సూర ఆంజనేయులు కొంతకాలంగా గొడవపడుతున్నాడని శంభులింగం కుటుంబసభ్యులు ఆరోపిస్తారు. ఈ క్రమంలో ఇవాళ ఇంటికి వచ్చి దాడి చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, అధిక వడ్డీతో సూర ఆంజనేయులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని గతంలో ఆయనపై పలు కేసులు ఉన్నాయని సమాచారం.


### గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు అందజేత

**టి మీడియా, మార్చి 11,టేకులపల్లి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయ శాఖకు పాల్వంచకు చెందిన నవ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను బుధవారం అందజేసింది. ఈ సందర్భంగా టేకులపల్లి తాసీల్దార్ ఎల్.వీరభద్రం, సర్పంచ్ బోడ బాలు నాయక్ హాజరై మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువతకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందించడం అభినందనీయమన్నారు. లైబ్రేరియన్ ఆర్.నాగన్న మాట్లాడుతూ..గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల కొరత ఉన్న నేపథ్యంలో నవ లిమిటెడ్ యాజమాన్యాన్ని సంప్రదించామని తెలిపారు. వెంటనే స్పందించి పుస్తకాలను అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వసంత, డీజీఎం ఏ జీ శంకర్, సీఎస్ఆర్ మేనేజర్ సీహెచ్.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రాజేశ్, సీఎస్ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.




## మాతృభాషతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలుపై సదస్సు

**టీ.మీడియా,మార్చి11,చింతూరు:**చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం,ఐ క్యూ ఎ సి ఆధ్వర్యంలో బుధవారం మాతృభాషతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు అనే అంశంపై జాతీయస్థాయి వెబినార్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు భాషలో ఉపాధి అవకాశాలు, పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకత్వం నుండి ప్రారంభమై మీడియా, జర్నలిజం,అనువాదం, యూట్యూబ్, డిజిటల్ మార్కెటింగ్, ఇతర సోషల్ మీడియా వేదికల వరకు విస్తరించాయన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తులు గా ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం సి.ఎస్.టి.ఎస్.అధ్యాపకులు డా. జి వెంకట లాల్, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా సత్తుపల్లి జి.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా. ఎమ్ మాధవి, పోలవరం జిల్లా రంపచోడవరం తెలుగు అధ్యాపకులు డా. డి.రవికుమార్ పాల్గొని తెలుగు భాష విశిష్టత, తెలుగు భాషతో ప్రభుత్వ పాలనారంగం, బోధనారంగం, సృజనాత్మక రంగం, పత్రిక – ప్రసారంగాలు, అనువాద రంగం, సాహిత్య రంగం, సాఫ్ట్వేర్ రంగాలలో





ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గూర్చి తెలియజేశారు. తెలుగు విభాగాధిపతి కె. లక్ష్మి ప్రసన్న కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ రంగం , బోధన రంగం, సబ్ టైటిలింగ్, కంటెంట్ రైటింగ్, స్క్రిప్ట్ రచన, సినిమా, టెలివిజన్ వంటి రంగాల్లో తెలుగు అభ్యాసకులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయన్నారు.ఈ సెమినార్ లో 125 మంది పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లిశేఖర్, సీనియర్ అధ్యాపకులు జి.వెంకట్రావు, డా. వై పద్మ, ఎస్. అప్పనమ్మ, డా. కె.శకుంతల, జి.హారతి, ఎం. నాగ మోహన్ రావు, జి.సాయికుమార్, బి.శ్రీనివాసరావు,ఆర్. మౌనిక, ఎన్. ఆనంద్, కె. కీర్తి, ఆర్. కిరణ్మయి, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## డిప్యూటేషన్ పేరిట కార్యదర్శుల బదిలీలు..

**-సొంత మండలాలకు ప్రయాణం.**

**టీ మీడియా,మార్చి11,ఖమ్మం ప్రతినిధి:** జిల్లాలో గ్రామపంచాయతీ కార్యదర్శుల బదిలీల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. డిప్యూటేషన్ పేరుతో కొంతమంది కార్యదర్శులు తిరిగి సొంత మండలాలకు , గతంలో పని చేసిన మండలాలకు వెళ్లడం, కొన్నిచోట్ల ఒకే గ్రామపంచాయతీలో ఇద్దరు కార్యదర్శులను నియమించడం వంటి పరిణామాలు అనుమానాలకు తావిస్తున్నాయి. బదిలీల్లో స్పష్టత లేకపోవడంతో పంచాయతీల పరిపాలనపై ప్రభావం పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సొంత మండలాల్లో పనిచేస్తున్న కార్యదర్శుల వల్ల గ్రామాల అభివృద్ధి దెబ్బతింటోందన్న ఆరోపణల నేపథ్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల బదిలీలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల కొంతమంది కార్యదర్శులు అంగబలం, ఆర్థిక బలం, రాజకీయ ప్రభావంతో డిప్యూటేషన్ పేరుతో మళ్లీ సొంత మండలాలకు వెళ్లుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా సింగరేణి మండలంలో పరిస్థితి మరింత విచిత్రంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. మండలంలోని 41 గ్రామపంచాయతీలకు 35 మంది కార్యదర్శులు విధులు నిర్వహిస్తుండగా కొన్నిచోట్ల ఒకే గ్రామపంచాయతీలో ఇద్దరు కార్యదర్శులను రెగ్యులర్, డిప్యూటేషన్‌గా నియమించడం గందరగోళానికి దారితీస్తోంది. డిప్యూటేషన్‌పై వచ్చిన కార్యదర్శి కొనసాగుతుండగానే అదే పంచాయతీకి కొత్త కార్యదర్శిని పోస్టింగ్ ఇవ్వడంతో ఎవరిని కొనసాగించాలి, ఎవరికి అంతర్గత బదిలీ ఇవ్వాలి అనే అంశంపై పై అధికారుల నుంచి స్పష్టత లేకపోవడం సమస్యగా మారింది.ఈ




పరిస్థితుల్లో గ్రామపంచాయతీల పరిపాలనలో అయోమయం నెలకొంటోందని గ్రామస్థులు చెబుతున్నారు. డిప్యూటేషన్ బదిలీలపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి, బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామాల అభివృద్ధి దృష్ట్యా స్పష్టమైన ప్రమాణాలతో కార్యదర్శుల బదిలీలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ఏరియా ఆసుపత్రిలో

### మెరుగు అవుతున్న వైద్యసేవలు

**టి మీడియా, మార్చి 11, అశ్వారావుపేట**

అశ్వారావుపేట ఏరియా ఆస్పత్రిలో ప్రసూతి వైద్యసేవలు మెరుగు పడుతున్నాయి. గతం ఏ మాత్రం కాన్పు కష్టం అయినా కొత్తగూడెం లేక ఖమ్మం తరలించేవారు. ప్రస్తుతం కష్టాలను అధిగమించి నాణ్యమైన సేవలు స్థానికులకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి 12 నుంచి బుధవారం తెల్లవారు జామున 5 గంటల లోపు అంటే ఐదు గంటలు లోపు ఐదుగురు నిండు గర్భిణులకు విధుల్లో ఉన్న వైద్యసిబ్బంది సునాయాసంగా సాధారణ కాన్పులు జరిపి వారి పనుల్లో ప్రతిభను కనబరిచారు. ఈ కాన్పుల్లో ముగ్గురు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు. తల్లులు, బిడ్డలు ఇరువురు సంపూర్ణ ఆరోగ్యం గా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి (సూపరింటెండెంట్) డాక్టర్ రాధా రుక్మిణి మాట్లాడుతూ సాధారణ కాన్పులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇక్కడ రోగులకు ప్రభుత్వ సేవల మీద నమ్మకం కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో సురక్షిత సుఖ ప్రసవాలు కోసం 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వ్యయ ప్రయాసలకోర్చి గర్భిణిలు వారి కుటుంబ సభ్యులు వెళ్లే వారని, కానీ నేడు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, డీసీహెచ్ రవి బాబు సహకారాలతో 24 గంటల ప్రసూతి వైద్యుల పర్యవేక్షణ, ఆపరేషన్ థియేటర్, మెటర్నిటీ వార్డులలో ఏసీ సౌకర్యం, ఇతర మౌలిక వసతులు, సౌకర్యాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. అలాగే రోగులకు టిఫా స్కాన్ తో పాటు అన్ని రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. తద్వారా గర్భిణులు స్థానిక ఆసుపత్రిలోనే ప్రసవాలకు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసూతి వైద్యురాలు డాక్టర్ మౌనిక, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ ఆశ వర్ధిని, నర్సింగ్ ఆఫీసర్ వీర కుమారి, ఏఎన్ఎం సుజాత, పీసీ అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం

వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.పాఠశాలలో 120 మంది విద్యార్థులు ఉండగా హాజరు శాతం తక్కువగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పలువురు లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఇల్లు నిర్మాణానికి మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకున్నారా, నిర్మాణానికి అవసరమైన ఇసుక ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు, పనులు కొనసాగించడంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. , ఆరోగ్య సేవలు అందించే ప్రధాన కేంద్రాలుగా అంగన్‌వాడీలు పనిచేస్తున్నాయని తెలిపారు. అందువల్ల అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సరిపడా మరుగుదొడ్లు లేవని, క్రీడలు ఆడుకునేందుకు ఫిజికల్ ట్రైనర్ అవసరమని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఐటీడీఏ పీవోతో మాట్లాడి అవసరమైన మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు ఫిజికల్ ట్రైనర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఐదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పాఠ్యపుస్తకాలను చదివించి ఇంగ్లీష్ చదవడంలో వారి సామర్థ్యాలను పరిశీలించారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌ను అభినందిస్తూ లైబ్రరీ ఏర్పాటు చేయాలని సూచించారు.చంద్రుగొండ బస్టాండ్‌ను కూడా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో సీపీఓ సంజీవరావు,మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, ఎంపీవో ఖాన్, ఎంపీపీ ఖాన్, సర్పంచ్ బొర్రా లలిత కుమారి, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఎంఈఓ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.